# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారము, హైదరాబాద్ 17.07.2025 | 24 క్యారెట్లు 9,928.00 | కిలో వెండి 1,24,000 | 31 °C | సంపుటి:3 | సంచిక:199

www.vishalabharati.com


## ఫ్లై ఓవర్ పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**మేడిపల్లి, విశాలభారతి:** ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి నారపల్లి వరకు 8 కిలోమీటర్లు నిర్మిస్తున్న ఉప్పల్ ఎలివేటడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనులను రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పిర్జాదిగూడ నగరపాలక సంస్థ మేడిపల్లి వద్ద బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. టెక్నికల్ సమస్యల మూలంగా ఫ్లైఓవర్ సంవత్సరాలుగా ఆర్థిక సమస్యలతో ఆగిపోయిన పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మా ప్రభుత్వ హయాంలో కొత్త ఊపునిచ్చాం కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ తో కలిసి పలు మంతనాలు జరిపి. పాత కాంట్రాక్టర్లను మార్చి పనులను వేగవంతం చేశాం ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. నగరంలోని పివీ ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతి పెద్ద ఫ్లైఓవర్ గా ఇది నిలువనుంది. దసరా పండుగలోపు పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం 72 కులాలతో భేటీ

- 72 కులాల ప్రతినిధులతో కవిత సమావేశం
- బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు పోరాటం
- రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా ఇవ్వాలి
- అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ అవసరం
- గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

.. మిగతా 2 లో



### చంద్రబాబు-రేవంత్ సమావేశం.. వైసీపీ, బీఆర్ఎస్

# జీర్ణించుకోగలవా?

### సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు సమావేశం

- ఢిల్లీలో శ్రమశక్తి భవన్‌లో ముఖాముఖి
- రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు
- బనకచర్లపై చర్చ అవసరం లేదంటున్న తెలంగాణ ప్రభుత్వం
- ఈ సమావేశాన్ని బీజేపీ కూడా స్వాగతిస్తుంది
- వైసీపీ, బీఆర్ఎస్ ఈ సమావేశాన్ని జీర్ణించుకోవడం కష్టమే అంటున్నారు
- కీలక సమావేశంపై జగన్‌కి ఏమాత్రం అవగాహన లేదు

2 లో

ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి మంత్రి హెచ్ ఆర్ పాటిల్ సమక్షంలో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటున్నారు. వారితో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖల కార్యదర్శులు, ఇంజనీర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో



## రేవంత్ రెడ్డి దమ్ముంటే చర్చకు రా: కేటీఆర్

- మేడిగడ్డ బ్యారేజీపై సీఎం రేవంత్ చర్చకు రావాలి
- కాంగ్రెస్ మేనిఫెస్టో ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం
- తమ హయాంలో అన్నీ బాగానే ఉన్నాయని కేటీఆర్
- కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
- రేవంత్ రెడ్డి హామీలపై మాట తప్పుతున్నారు
- కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం అంటున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీ మీద దమ్ముంటే చర్చకు రావాలంటూ కేటీఆర్ సవాల్ విసిరారు. రాజకీయాల్లో తిట్లు వాడటం తమకూ ఇష్టం లేదని, కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ అభయ హస్తం మానిఫెస్టో ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం

మిగతా 2 లో

## కేసీఆర్ తెలంగాణ హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారు: సీఎం రేవంత్ రెడ్డి



- జల వివాదాలపై ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో సమావేశం
- సీఎం రేవంత్ రెడ్డి, సీఎం చంద్రబాబుతో గంటన్నరపాటు చర్చలు
- బనకచర్ల ప్రతిపాదన భేటీలో రాలేదన్న సీఎం రేవంత్‌రెడ్డి
- కృష్ణాజలాల వినియోగంపై నిపుణుల కమిటీ
- నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయి
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం
- కేసీఆర్ చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రెండు తెలుగు రాష్ట్రాల నడుమ జల వివాదాలపై ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సారధ్యంలో ఇద్దరు సీఎంలతో గంటన్నరపాటు కీలక సమావేశం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన

.. మిగతా 2 లో



## ఒకేరోజు ముగ్గురు కేజీబీవీ విద్యార్థినులు ఆత్మహత్య

- రాష్ట్రంలో ఒకేరోజు మూడు వేరువేరు కేజీబీవిల్లో ముగ్గురు విద్యార్థినులు ఆత్మహత్య
- ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం
- వికారాబాద్ జిల్లాకి చెందిన నవీంద్ర (16) అనే బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య
- ఫ్యాన్ కు ఉరేసుకొని ఒకరు, మొదటి అంతస్తు నుంచి దూకి మరొకరు ఆత్మహత్య
- రేవంత్ సర్కార్ ఇకనైనా వీటిపై దృష్టి పెట్టి విద్యార్థులను కాపాడాలి

2 లో

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు
- జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ పంచాయతీ స్థానాల సంఖ్య ఖరారు
- ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ
- ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ

## రాష్ట్రంలో పంచాయతీలు

# ఖరారు

**స్టేట్ బ్యూరో, విశాలభారతి:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీలు (జడ్పీటీసీ), మండల పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీల (ఎంపీటీసీ), పంచాయతీ స్థానాల సంఖ్యను

మిగతా 2 లో



vishalabharathi Telugu Daily

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారము
17.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## బోడుప్పల్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లో 20 లక్షల నిధులతో నూతన సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , వారితో పాటు మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ , పుడ్లకండ్ల జంగారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# చంద్రబాబు-రేవంత్ సమావేశం..
# వైసీపీ, బీఆర్ఎస్ జీర్ణించుకోగలవా?



బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం ముందే కేంద్రానికి లేఖ వ్రాసింది కనుక దీనిపై నేడు చర్చ జరుగుతుందో లేదో ఇంకా తెలియాల్సి ఉంది. కానీ ఈ సమావేశంలో కృష్ణా, గోదావరి జలాల లభ్యత, పంపకాలు, వాటిపై రెండు రాష్ట్రాలలో నిర్మిస్తున్న ప్రాజెక్టులు తదితర అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఉన్నతాధికారుల మధ్య సత్సంబంధాలు ఉండటం వలన ఈ సమావేశంలో కొన్ని సానుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాలకు ఇది చాలా అవసరం కూడా.

ఢిల్లీలో జరుగుతున్న ఈ కీలక సమావేశం పట్ల ఏపీలో కూటమి పార్టీలు, తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు స్వాగతిస్తున్నాయి. కానీ ఏపీలో వైసీపీ, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఈ సమావేశాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టమే. కృష్ణా, గోదావరి జలాలతో తెలంగాణలో పండే పంటల కంటే బీఆర్ఎస్ పార్టీ 'తెలంగాణ సెంటిమెంట్' బాగా పండించుకుంటుంది.

కనుక తమ ప్రమేయం లేకుండానే ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఇద్దరూ సమావేశమయ్యి నదీ జలాల పంపకాలపై మాట్లాడుకొని నిర్ణయాలు తీసుకోవడం ఆ పార్టీ జీర్ణించుకోవడం చాలా కష్టమే. ఢిల్లీలో జరుగుతున్న ఈ కీలక సమావేశంపై జగన్‌కి ఏమాత్రం అవగాహన లేదు కనుక ఆసక్తి కూడా లేదు. కనుక పల్నాడు పర్యటన-రప్పరప్పా డైలాగులతో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచి అందరి దృష్టి ఆకర్షించేందుకు ఏవిదంగా ప్రయత్నించారో, అదేవిదంగా నేడు హడావుడిగా తాడేపల్లి ప్యాలస్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ఢిల్లీ సమావేశం నుంచి అందరి దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నం చేశారు. ఇదివరకు కేసీఆర్, జగన్ ముఖ్య మంత్రులుగా ఉన్నప్పుడు వారి మధ్య సత్సంబంధాలు ఉన్నందున ఈ నదీ జలాల సమస్యలను సులువుగా పరిష్కరించుకోగలిగి ఉండేవారు.

కానీ ఈ నీళ్ళ పేరుతో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ సెంటిమెంట్ పండించుకుంటూ రాజకీయ లబ్ధి పొందుతోంది. కనుక జగన్ కూడా ఏపీ నీటి వాటాల గురించి చర్చించేందుకు ఆసక్తి చూపలేదు. కానీ ఇప్పుడు రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, అలాగే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలకి మధ్య సత్సంబంధాలు ఉన్నందున ఈ సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించకపోయినా, కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టుల గురించి చర్చించి రెండు రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది.

## కేసీఆర్ తెలంగాణ హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారు: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



మీడియా సమావేశంలో ఏపీ నుంచి బనకచర్ల కడతామన్న ప్రతిపాదన భేటీలో రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని అన్నారు. కృష్ణాజలాల వినియోగంపై నిపుణులు, అధికారులతో త్వరలో కమిటీ ఏర్పాటు చేసి దాని నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందన్న సీఎం నదీజలాల సమస్యలపై కమిటీ చర్చించాక తదుపరి కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో తెలంగాణ హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం తాము చేస్తున్నామని, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగినట్లు తెలిపారు. అన్నీ అనుమానించుకుంటూ పోతే ముందుకు సాగలేమని కుండబద్దలుకొట్టారు.

ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్ర మాత్రమే పోషించిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఎవరి వైపు కూడా మాట్లాడలేదని, ఈ భేటీ కచ్చితంగా తెలంగాణ విజయంగానే భావిస్తున్నామని అభిప్రాయపడ్డారు. టెలిమెట్రీల ఏర్పాటు, శ్రీశైలం మరమ్మత్తులకు ఏపీ అంగీకరించడం తమ విజయమే అని చెప్పారు. కృష్ణా జలాల వినియోగంపై కమిటీ ఏర్పాటుకు ఏపీ అంగీకరించడం కూడా తెలంగాణ విజయమేనని అన్నారు. ఈ కీలక భేటీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ జడ్జి తరహా పాత్ర పోషించినట్లు తెలిపారు.

తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడతూ కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై కొన్ని సందేహాలు ఉన్నాయని, టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. టెలిమెట్రీల ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించిందని, ప్రస్తుతం అన్ని పాయింట్లలో యుద్ధప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకరించాయని తెలిపారు. టెలిమెట్రీల ఏర్పాటుకు ఖర్చును తామూ భరిస్తామని చెప్పిన ఉత్తమ్ తెలంగాణ సూచనల మేరకు శ్రీశైలం డ్యామ్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు వివరించారు.

విభజన చట్టం ప్రకారం శ్రీశైలం డ్యామ్ మరమ్మత్తుల పూర్తి బాధ్యత ఏపీ ప్రభుత్వానిదేనని, కేంద్రం సూచనల మేరకు శ్రీశైలం మరమ్మత్తులకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. విభజన చట్టం ప్రకారం కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డును అమరావతిలో ఏర్పాటు చేసుకునేందుకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు వెల్లడించారు. కృష్ణాజలాల వినియోగంపై నిపుణులు, అధికారులతో కమిటీ ఏర్పాటు వారంలోగా పూర్తవుతుందని తెలిపారు. నిపుణులు, అధికారుల కమిటీ నెల రోజుల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు. ఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎంపీలు సురేశ్ కుమార్ షెట్కర్, రఘువీర్ రెడ్డి, వంశీకృష్ణ, మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దమ్ముంటే చర్చకు రా: కేటీఆర్

- మేడిగడ్డ బ్యారేజీపై సీఎం రేవంత్ చర్చకు రావాలి
- కాంగ్రెస్ మేనిఫెస్టో ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం
- తమ హయాంలో అన్నీ బాగానే ఉన్నాయని కేటీఆర్
- కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
- రేవంత్ రెడ్డి హామీలపై మాట తప్పుతున్నారు
- కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం అంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)



అంటూ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం అంటూ విమర్శిస్తున్నారని.. అదే మేడిగడ్డ బ్యారేజ్ మీదే చర్చకు వస్తావా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. కేసీఆర్ పేరును తీసుకొచ్చి చర్చకు వస్తావా అంటూ రేవంత్ ప్రతిసారీ సవాల్ విసురుతున్నారని, సరే రమ్మని చర్చకు పిలిస్తే దాటవేస్తుంటారని విమర్శించారు. తమ హయాంలో ప్రాజెక్టులో అన్నీ భాగానే ఉన్నాయని, కావాలనే విమర్శలు చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ఇప్పటి వరకూ ఒక్క కొత్త పథకం కూడా అమలు కాలేదన్నారు. ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదని, రైతు బంధు పెంచలేదని కేటీఆర్ విమర్శించారు. కనీసం దళిత బంధు కూడా ఇవ్వలేకపోతివే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఏ హామీ కూడా అమలు చేయడం లేదు.. మరి సంపద ఎక్కడికి పోతుంది అంటూ ఆయన ప్రశ్నించారు. ఢిల్లీల్లో ఉన్న రాహుల్ గాంధీకా లేక కాంట్రాక్టర్లకా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ఇచ్చిన హామీలు అమలు చేయండి అని అడుగుతుంటే.. ఏం చేస్తారో చేసుకోండి, నన్ను కోసుకు తింటారా అంటూ రేవంత్ రెడ్డి రంకెలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో తయారు చేసిన శ్రీధర్ రెడ్డి ఆ రోజు వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని, కానీ ఇప్పుడు ఎప్పుడడిగినా అవుతాయని అంటున్నారంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి వారు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని, లేకుంటే రీకాల్ వ్యవస్థను మన దేశంలో కూడా ప్రవేశపెట్టేవారని కేటీఆర్ చెప్పారు.

## రాష్ట్రంలో పంచాయతీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

ఇదే సమయంలో రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్య 12,778 ఉండగా, వార్డుల సంఖ్య 1,12,000గా ఉంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే, 2019లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. అప్పటి ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు 570 ఉండగా, ఎంపీటీసీ స్థానాలు 5,817, గ్రామ పంచాయతీలు 12,848గా ఉన్నాయి. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో జనవరి 30, 2024న ముగిసిన 12,845 గ్రామ పంచాయతీలు, 5,817 ఎంపీటీసీలు, 538 జడ్పీటీసీల గడువు తర్వాత నిర్వహించబడలేదు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి.

అయితే, ఈసారి జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీసీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి.

ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది.

ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీగా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు

## ఒకేరోజు ముగ్గురు కేజీబీవీ విద్యార్థినులు ఆత్మహత్య

- రాష్ట్రంలో ఒకేరోజు మూడు వేరువేరు కేజీబీవిల్లో ముగ్గురు విద్యార్థినులు ఆత్మహత్య
- ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం
- వికారాబాద్ జిల్లాకి చెందిన నవీంద్ర (16) అనే బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య
- ఫ్యాన్ కు ఉరేసుకొని ఒకరు, మొదటి అంతస్తు నుంచి దూకి మరొకరు ఆత్మహత్య
- రేవంత్ సర్కార్ ఇకనైనా వీటిపై దృష్టి పెట్టి విద్యార్థులను కాపాడాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఒకేరోజు ముగ్గురు కేజీబీవీ విద్యార్థినులు ఆత్మహత్య.. అసలేం జరుగుతోందక్కడ? తెలంగాణ రాష్ట్రంలో ఒకేరోజు మూడు వేరువేరు కేజీబీవిల్లో ముగ్గురు విద్యార్థినులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ 3 ఘటనలూ ఒకే రోజున జరగడం.. అదీ ముగ్గురూ కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలల్లో చదువుతున్నవారే కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర గురుకులాల్లో అసలేం జరుగుతుందంటూ విమర్శలు వస్తున్నాయి.

వికారాబాద్ జిల్లా పరిగి మండలం యాబాజి గూడ గ్రామానికి చెందిన నవీంద్ర (16) అనే బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన తిమ్మగల్ల నవీన్ కుమార్ అనే యువకుడు తమ బాలికను వేదించేవాడు. గతంలో పాలమాకుల కస్తుర్భా పాఠశాలలో చదువుతుండగా అక్కడికి కూడా వెళ్ళేవాడని బాలిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. యువకుడు పదే పదే బాలిక కోసం పాఠశాలకు వస్తూ ఉండడంతో ఇతర విద్యార్థులపై ప్రభావం పడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ టీసీ ఇచ్చి పంపారు. అప్పటి నుండి బాలిక ఎవరితో సరిగ్గా మాట్లడటం లేదని తెలిపారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పక్కన ఉన్న షెడ్‌లో బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలిక మృతి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ నిమ్మ వెంకటేశ్వర్లు, వసుంధర దంపతులకు కుమార్తె తనూషా మహాలక్ష్మి (14) నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి చదువుతోంది. జులై 4న జ్వరంతో బాలిక ఇంటికి వెళ్లింది. తిరిగి జులై 6వ తేదీన పాఠశాలకు వచ్చింది. ఆదివారం తనూషా తల్లి పాఠశాల వచ్చి భోజనం పెట్టి వెళ్లింది. సోమవారం సాయంత్రం తండ్రి వెంకటేశ్వర్లు కూడా పాఠశాలకు వచ్చి తనూషాను చూసి వెళ్లాడు. ఏంజరిగిందో తెలియదుగానీ మంగళవారం తెల్లవారుజామున తనూషా పాఠశాలలోని పదో తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించింది. సంఘటన జరిగిన రోజు రాత్రి విధుల్లో ఉన్న హిందీ ఉపాధ్యాయురాలు సునీత పాఠశాల ప్రత్యేకాధికారి వెంకటరమణకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి తండ్రి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

నారాయణపేట జిల్లా భూత్పూర్‌కు చెందిన సాయి శ్రుతి గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని కేజీబీవిల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఏం జరిగిందో తెలియదుగానీ మంగళవారం పాఠశాలలోని మొదటి అంతస్తు నుంచి సాయి శ్రుతి కిందకు దూకేసింది. తీవ్రంగా గాయపడిన విద్యార్థిని పాఠశాల సిబ్బంది వెంటనే గద్వాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ బాలిక వెన్నెముకకు తీవ్రగాయమైందని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. సాయిశ్రుతి ఇంటిపై బెంగతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పాఠశాల స్పెషలాఫీసర్ పద్మావతి తెలిపారు. ఇటీవల గురుకుల పాఠశాలల విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతుండటం తల్లిదండ్రుల్లో ఆందోళన రేపుతోంది. రేవంత్ సర్కార్ ఇకనైనా వీటిపై దృష్టి పెట్టి విద్యార్థుల జీవితాలను కాపాడాలంటూ మొరపెట్టుకుంటున్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం 72 కులాలతో భేటీ

- 72 కులాల ప్రతినిధులతో కవిత సమావేశం
- బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు పోరాటం
- రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా ఇవ్వాలి
- అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ అవసరం
- గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఆ 25 వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందన్నారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో కవిత సమావేశం నిర్వహించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని.. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని.. అది కేంద్రం పరిధిలో ఉంటుందని.. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని ఆమె చెప్పారు.

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని.. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదముందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ ఛైర్మన్లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోందని.. వెంటనే రూ. 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారము
17.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# మీ పశువులకు మీదే బాధ్యత



**మణుగూరు, విశాలభారతి:**
మణుగూరు మున్సిపాలిటీ లోని పశువుల యజమానులకు, మీ పశువులను జాగ్రత్త చేసుకొని పట్టణ ప్రజలకు ఇబ్బందులు (ప్రమాదాలు) జరగకుండా సహకరించాలని, మీ పశువులకు మీదే బాధ్యత అని మణుగూరు మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. పశువులను రోడ్డు పై వదిలి వేయడం వలన వాహనదారులకు, పాదచారులకు మరియు మీ పశువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున మీ పశువులను రోడ్డుపైకి రాకుండా మీరే సంరక్షించుకోవాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా విరుద్ధంగా ప్రవర్తించిన యెడల మీ పై చట్ట పరమైన చర్యలు తీసుకోనబడును అని, పశువులను రోడ్డు పై వదిలి వేయడం వలన కలిగే ఇబ్బందులకు మీరే పూర్తి భాధ్యత వహించవలసి వస్తుంది అని తెలియజేశారు.

# రూ.59 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు



- శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే
- చిల్కానగర్ డివిజన్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి

**ఉప్పల్, విశాలభారతి:**
చిల్కానగర్ డివిజన్‌లో వివిధ కాలనీ లో మరియు బస్తీలలో సుమారు 59 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో సుమారు 95 కోట్ల నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి డివిజన్ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొన్ని కాలనీలలో మరియు బస్తీలలో శివరేజ్ కొత్త లైన్లు వేయాల్సిన అవసరం ఉన్నదని దానివల్ల కొన్ని సీసీ రోడ్ల పనులు జాప్యం అవుతున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కి నిధుల విషయంలో పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని వారికి చిలికానగర్ డివిజన్ ప్రజల తరఫున మరియు మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మిగతా కాలనీలలో మరియు బస్తీలలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని కొనియాడారు.

శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కాలనీల వివరాలు .
బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ , ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, పలు కాలనీల బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ, కుమ్మరి కుంట అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం 30 కోట్లు నిధులు

**హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి**




**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
నియోజకవర్గ అభివృద్ధి కోసం 30 కోట్లు రూపాయలతో నిధులు మంజూరు చేసిన శుభ సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేయడం జరిగింది, ఈ సందర్భంగా కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎల్లవేళలా శక్తి వంచన లేకుండా పనిచేయుచున్న స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి తో పాటు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం 30 కోట్ల రూపాయలు అందులోనూ పెద్ద అంబర్పేట మున్సిపాలిటీకి 13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం చాలా సంతోషకరమని హర్షం వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు ఏ ఎం సి వైస్ చైర్మన్ భాస్కరా చారి , మాజీ వైస్ చైర్మన్ మున్సిపల్ సిద్ధంకి కృష్ణారెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేందర్,మాజీ కౌన్సిలర్లు విజయేందర్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ గౌడ్,జగన్,ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పాలడుగు నాగర్జున, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి నరసింహ, మాధవరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నితిన్, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి యాదవ్, శ్రీనివాస్,శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మునుగోడు, విశాలభారతి:**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తనయుడు సుశి ఇన్ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి,బాణసంచా పేల్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తనయుడు సుశి ఇన్ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదినం సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో బుధవారం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు అలాగే మునుగోడు ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు అబ్బన బోయిన రామ్, జాల మణికంఠ, బోయపర్తి ప్రసాద్, దుబ్బ ప్రభాకర్, నక్క వెంకన్న, ఎల్లేష్,కొంక రాజు తదితరులు పాల్గొన్నారు.

- మునుగోడు, విశాలభారతి

# రేషన్ కార్డులు పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**ఎమ్మెల్యే యశస్విని**

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను దేవరుప్పుల మండలంలోని ఆయాగ్రామాలలో ఉన్న 95 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వం వచ్చినంక అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని,ఇందిరమ్మ అంటేనే మహిళలకు అభిమానమని,ఇంకా రెండు విడతల్లో ఇండ్లు వస్తాయని,రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచులను,ఎంపిటిసిలను, జెడ్పీటీసీని గెలిపించుకోవాలని,గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని,అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని చెప్తుంది మరి ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని,గతంలో రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇప్పుడూ రేషన్ కార్డులు ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమనని,రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాటి సురేష్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి,ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,మహ్మద్ గులాం రసూల్,యూత్ మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,మండల నాయకులు బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవి,తోటకూరి పాండు కృష్ణ,రామచందర్ నాయక్,రెడ్డి రాజుల రమేశ్,తదితర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పైప్ లైన్ పనులను పరిశీలించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీలో జరుగుతున్న నూతన మంచినీటి పైప్ లైన్ పనులను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , కాలనీవాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు పైప్ లైన్ నిర్మాణం జరుగుతున్న వీధిలో పూర్తిస్థాయిలో పైప్ లైన్ నిర్మాణం కోసం మరొక్క 18ఫీట్ల పైప్ లైన్ ఎక్సటెన్షన్ చేయవలసిందిగా కార్పొరేటర్ కి విజ్ఞప్తి చేయడంతో, కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి పైప్ లైన్ ఎక్సటెన్షన్ కోసం చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీసంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# చేయూత పెన్షన్ 4వేలకు పెంచాలి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రంలోని వి హెచ్ పిఎస్, ఎంఆర్ పిఎస్ సంయుక్త సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి విహెచ్ పి ఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్ అధ్యక్షత వహించగా విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దం సోమరాజు పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు 6వేలు,వృద్ధులు,వితంతువుల చేయూత పెన్షన్ 4వేలకు పెంచాలని,కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెన్షన్ పై ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని,వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల విషయంలో ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని,మాటల్లో ఒకటి, చేతల్లో మరొకటి చెబుతూ పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తున్నదని మండిపడ్డారు. ఈ నెల 29న చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల సీనియర్ నాయకులు కొంగరి రాములు మాదిగ, విఎచ్ పిఎస్ సీనియర్ నాయకులు మేడ సుధాకర్, దండు రామచంద్రయ్య, మేకల ఐలయ్య, రమణారెడ్డి, గుగులోతు వెంకట్, నారాబోయిన సోమయ్య, ధరావత్ రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల మధ్య మురుగునీటి శుద్ధి ప్లాంటు వద్దు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఇళ్ల మధ్య మురుగునీరు శుద్ధి చేసే ప్లాంటును ఏర్పాటు చేయవద్దని హెచ్ ఎం డబ్ల్యుఎస్ అధికారులకు పలు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడలో విఘ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, కేకే -2 నగర్, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీల మధ్య ఎస్ టి పి (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ను ఏర్పాటు చేయాలని గతంలో అధికారులు నిర్ణయించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని బుధవారం నగరంలోని జలమండలి కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. దాదాపు పది కాలనీల మధ్యలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం, వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం తలెత్తి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కొన్ని రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి సమస్యను వివరించినట్లు పేర్కొన్నారు. ఎస్ టి పి ని ఇళ్లకు దూరంగా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై స్పందించిన జలమండలి అధికారులు రెవెన్యూ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




# పర్మిషన్ ప్లాన్‌కు వ్యతిరేకంగా ఇంటి నిర్మాణం

**సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
టౌన్ ప్లానింగ్ అధికారులు ఓ ఇంటిని సీజ్ చేశారు. ఇంటి శాంక్షన్ ప్లాన్ కు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడంతో రాజేంద్రనగర్ సర్కిల్ ఉన్నతాధికారులు బుధవారం సీజ్ చేశారు. వివరాలు. అఫ్జల్ నవాజ్ ఖాన్ అనే వ్యక్తి రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని జనచైతన్య కాలనీ లో శాంక్షన్ ప్లాన్ కు విరుద్ధంగా మూడవ ఫ్లోర్, అదేవిధంగా నాలుగో ఫ్లోర్ లో పెంట్ హౌస్ నిర్మించాడు. ఈ విషయమై యజమానికి టౌన్ ప్లానింగ్ అధికారులు షోకాజ్ నోటీస్, స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసినా ఫలితం లేకపోయింది. దీంతో బుధవారం డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు మూడు, నాలుగు ఫ్లోర్లు సీజ్ చేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారము
17.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## సిమెంటు రోడ్డు పోశారు మట్టిని మరిచారు



**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండలంలోని బాద్గుణ, మాయాపూర్ గ్రామాలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి స్మశాన వాటికల వద్ద సిమెంటు రోడ్డును పోశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా మట్టిని పోయడం మరిచిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే మోరం పొయ్యలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మెటా ఏఐ.. మెగా ప్లాన్

- రూ.లక్షల కోట్ల వ్యయంతో ఏఐ సూపర్ క్లస్టర్లు.. 1341 మెగావాట్ల సామర్థ్యంతో తొలి క్లస్టర్ ప్రామెథియస్
- వచ్చే ఏడాది నాటికి అందుబాటులోకి మార్క్ జుకెర్‌బెర్గ్
- తర్వాత మరిన్ని క్లస్టర్లు.. 5గిగావాట్లతో హైపరియన్ క్లస్టర్
- ఓపెన్ ఏఐ, యాపిల్, ఆంత్రోపిక్ వంటి పెద్ద సంస్థల నుంచి ప్రతిభావంతులకు వల
- నియామకాల కోసం స్కేల్ ఏఐతో రూ.1.2 లక్షల కోట్ల ఒప్పందం



**ఇంటర్నెట్ డెస్క్, విశాలభారతి:**
'ఏఐ' రంగంలో ఇప్పటికే దూసుకుపోతున్న ఓపెన్ ఏఐ, డీప్‌సీక్ వంటివాటికి మరింత గట్టిపోటీ ఇచ్చేందుకు.. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు, మెటా సీఈవో జుకెర్‌బెర్గ్ భారీ ప్రణాళికలు రచించారు! రూ.లక్షల కోట్ల ఖర్చుతో భారీ 'ఏఐ' సూపర్‌క్లస్టర్ల నిర్మాణానికి నడుం బిగించారు!! 'ప్రామెథియస్' పేరుతో.. వచ్చే ఏడాది నాటికి 1341 మెగావాట్ల ఏఐ సూపర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. ఆ తర్వాత క్రమంగా ఆ శక్తిని పెంచుకుంటూ పోయి కొన్నేళ్ల తర్వాత 5 వేల గిగావాట్ల 'హైపరియన్' సూపర్‌క్లస్టర్‌ను నిర్మించనున్నట్టు వెల్లడించారు. ఇంతకీ ఏమిటీ సూపర్ క్లస్టర్లు? వీటివల్ల ఉపయోగం ఏంటి? అంటే.. కృత్రిమ మేధ ఎలా పనిచేస్తుందో ముందు తెలుసుకోవాలి. సాధారణంగా మనం గూగుల్‌లో ఏదైనా ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే.. సెర్చ్ చేసి, వచ్చిన సమాచారాన్నంతటినీ ఒక్కొక్కటిగా స్క్రోల్ చేసి, పనికొచ్చే డేటాను తీసుకుని దాన్ని క్రోడీకరిస్తేగానీ మన పని పూర్తి కాదు. ఇంత పనినీ చాట్‌జీపీటీ, డీప్‌సీక్ వంటి ఏఐలు కన్నుమూసి తెరిచేంతలో పూర్తిచేస్తున్న విషయం తెలిసిందే కదా! అవి అంత వేగంగా సమాచారాన్ని సేకరించడం వెనుక అసలు కిటుకు.. ఈ సూపర్ క్లస్టర్లే. ఇవి నేరుగా సమాచారాన్ని సేకరించడంలో ఉపయోగపడవుగానీ.. ఎలా సేకరించాలో ఏఐ మోడల్స్‌కు రోజులు, వారాలు, నెలల తరబడి శిక్షణ ఇస్తాయి. ఇంత శిక్షణ ఇవ్వడం మనుషులకు సాధ్యం కాదు కాబట్టి ఈ సూపర్ క్లస్టర్లను వినియోగిస్తారు. అలా.. డీప్‌సీక్ ఏఐ మోడల్‌కు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగిస్తున్న సూపర్ క్లస్టర్ సామర్థ్యం ఎంతో తెలుసా? కేవలం 12 నుంచి 14 మెగావాట్లు. చాట్‌జీపీటీకి శిక్షణ ఇవ్వడానికి ఉపయోగిస్తున్న సూపర్ క్లస్టర్ సామర్థ్యం 300 నుంచి 500 మెగావాట్లు! దానికి దాదాపు రెండున్నర రెట్ల అధిక సామర్థ్యంతో.. ఏకంగా 1341 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్లస్టర్ ఏర్పాటుకు మెటా సిద్ధమవుతోందంటే అది ఎంత శక్తిమంతమైనదో అర్థం చేసుకోవచ్చు. అందునా అది ఆరంభం మాత్రమే. మెటా ప్రణాళికలో తుది ప్రాజెక్టు.. అక్షరాలా 5 గిగావాట్ల సామర్థ్యం గల సూపర్ క్లస్టర్ నిర్మాణం. అంటే 'ప్రామెథియస్' కన్నా.. దాదాపు ఐదు రెట్ల అధిక సామర్థ్యం. అందుకే టెక్ ప్రపంచమంతా ఈ ప్రాజెక్టువైపు ఆసక్తిగా చూస్తోంది.



## నవోదయలో సత్తా చాటిన ఎక్సలెంట్ విద్యార్థులు

**మణుగూరు, విశాలభారతి:**
ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కి చెందిన రామటెంకి స్నితిక్ , సాలెద్ర ప్రీతం యాదవ్ అనే విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల మంది విద్యార్థులు పోటీ పడ్డ పరీక్షలో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కి మాత్రమే సాధ్యమని అన్నారు . సందర్భంగా రామటె%శీ%కి స్నితిక్ , సాలేంద్ర ప్రీతం యాదవ్ లను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, కరెస్పాడెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, నరేంద్ర, సురేష్,ఉపాధ్యాయులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ హుండీ లెక్కింపు

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో వున్నా ముత్యాలమ్మ దేవాలయ హుండీ ని శ్రీ ముత్యాలమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ల సతీష్ గౌడ్ సమక్షంలో ఉండి ఆదాయాన్ని లెక్కించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెక్కించిన ఉండి ఆదాయం మొత్తం 79,896 రూపాయలు ఉన్నాయని ఈ సందర్భంగా ఒక పత్రిక సమావేశంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టీ లింగస్వామి, సిహెచ్ శివ, నాగరాజు, సాయి, ప్రణయ్, లక్ష్మమ్మ, కమలమ్మ, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజవర్గం అభివృద్ధికి నిధుల వరద

- పలు అభివృద్ధి పనులకు రూ.4.21 కోట్ల నిధులు మంజూరు
- ప్రత్యేక కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి



**ఉప్పల్, విశాలభారతి:**
కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. డివిజన్‌లోని వివిధ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు ఏకకాలంలో రూ.4.21 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి గ దృష్టికి తీసుకెళ్లి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారు. చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు. చర్లపల్లి డివిజన్‌లోని మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.51కోట్లు చర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు. సీఎం రేవంతన్న ప్రత్యేక చొరవతోనే నిధుల విడుదల పరమేశ్వర్‌రెడ్డి,బొంతు శ్రీదేవి యాదవ్ ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని, దానికి అయ్యే నిధుల విడుదల చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందన్నారు. చర్లపల్లి డివిజన్ కు అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధుల ప్రొసిడింగ్ పత్రాలను పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి కాలనీ వాసులకు అందచేశారు. కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్టాప్ వద్ద బస్సులు ఆపాలి

- లి ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించిన కాలనీవాసులు
- సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
తుర్కయంజాల్ కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయం ఎదుట బస్ స్టాప్ వద్ద ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్సులు ఆపాలని
సిపిఎం పార్టీ సుందరయ్య నగర్ కాలనీ శాఖల ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 22 ,23 , 24 వార్డులో ఉండే సుందరయ్య కాలనీ ,లక్ష్మీ నగర్, ఇందిరమ్మ కాలనీ సాయినాథ్ కాలనీ, శ్రీరంగాపురం, శ్రీనివాస్ కాలనీ , ఆపిల్ రెవెన్యూ కాలనీలో తూర్కాయంజాల్ కట్ట మైసమ్మ ఆలయం కింద ఉన్నాయి. ఈ కాలనీలకు బస్టాండ్ ఇంజాపూర్ కట్ట మైసమ్మ దేవాలయం ఎదుట ఉంది. గత రెండు మూడు నెలల కాలం నుండి ఆర్టీసీ బస్సులు ఆపడం లేదనీ చెప్పారు. బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు, మహిళలు, కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే కట్ట మైసమ్మ ఆలయం ఎదుట బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సత్యనారాయణ, పోడేండ్ల శ్రీనివాసులు, ఐతరాజు కృష్ణ, శంకరయ్య, కే.కుమార్, కే.సత్యం, జి.సాయి , నరసింహ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ఆర్మూర్, విశాలభారతి:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు పాఠశాల సిబ్బందికి సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను బుధవారం కమిషనర్ సందర్శించారు. కలియతిరుగుతూ స్టోర్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అక్కడే మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. అంతకుముందు ఐదు, ఆరు వార్డులలో వందరోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ పనులు పర్యవేక్షించారు. ఏడో వార్డులో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించి, అంగడి బజార్ వద్ద డాక్రా మహిళలకు సంబంధించిన ఉత్పత్తుల మేళలో పాల్గొన్నారు.



## కరెంటు సమస్యలకు పరిష్కారం

**డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి**

**ఎబి నగర్, విశాలభారతి:**
మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని లెక్చరర్స్ కాలనీలో విద్యుత్ వినియోగదరులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాన్స్ఫార్మర్ పైనున్న 3ఫేస్ లలో లోడ్ హెచ్చుతగ్గులు లేకుండా సమంతరంగా డివైడ్ చేయడం జరిగింది అలాగే డివిజన్లోని వివిధ కాలనీలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా శ్రద్ధవహిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ ఖాద్రి గారికి వారి సిబ్బంది ని అభినందించిన జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఇంకా డివిజన్లోని వివిధ కాలనీలలో కరెంట్ సమస్యలను వెంటనే మా దృష్టికి లేదా ఎలక్ట్రిసిటీ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో లైన్ మెన్ యాదయ్య, బలరాం, బిజెపి నాయకులు కడారి యాదగిరి, ప్రమోద్ రెడ్డి, వెంకటరమణ గౌడ్,గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## జనవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తొర్రూరు, విశాలభారతి:**
తొర్రూరు మండలంలోని వెలికట్ట గ్రామంలో మెడికేర్ హాస్పటల్ సహకారంతో జన వికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. జనవికాస అందించే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని %ఎ%సూచించారు. బి.పి,షుగర్, మరియు జ్వరము వంటి వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 150 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్,వైద్య సిబ్బంది రాధాకృష్ణ, కిరణ్ కుమార్, శ్రీకాంత్,గ్రామ కార్యదర్శి బి.రమేష్ చందర్,కో ఆర్డినేటర్ సరిత, ప్రమీల, ధనలక్ష్మి,పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.




## నూతన ఎస్సై కి సన్మానం

**ఆర్మూర్ ,విశాల భారతి:**
బదిలీపై నందిపేట్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన నూతన ఎస్సై శ్యామ్ రాజ్ ను బిజెపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సన్మానించి శాలువాతో సత్కరించారు. బిజెపి అధ్యక్షులు పటోళ్ల రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాగ సురేష్, భూతం సాయి రెడ్డి, నర్సాగౌడ్, గద్దె రవీందర్, కెప్టెన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన ఎస్సైని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రేమ్, నందిపేట్ మండల నాయకులు శ్రీకాంత్, భూమేష్, సాగర్, నరేష్ గౌడ్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.